www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శుక్రవారం,సెప్టెంబర్25,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:202 | పేజీలు: 8 | వెల: రూ.5/-

భారత్ లో హ్యుందాయ్ 'బేయాన్'

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా, దేశీయ మార్కెట్లోకి తమ సరికొత్త మిడ్-సైజ్ ఎస్‌యూవీ 'బేయాన్' ()ను తీసుకువస్తోంది. దీనిని 'ఇంటెలిజెంట్ యుటిలిటీ వెహికల్'గా పరిచయం చేస్తూ, బుధవారం నుంచి అధికారికంగా బుకింగ్స్ ప్రారంభించింది. ఆసక్తి గల కస్టమర్లు రూ. 11,000 టోకెన్ అమౌంట్ చెల్లించి హ్యుందాయ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డీలర్‌షిప్‌ల ద్వారా ఈ కారును బుక్ చేసుకోవచ్చు.ఆధునిక భారతీయ కస్టమర్లను లక్ష్యంగా చేసుకుని 'ఇంటెలిజెన్స్ దట్ మూవ్స్' అనే థీమ్‌తో బేయాన్‌ను రూపొందించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో ప్రధాన ఆకర్షణగా జెనరేటివ్ ఏఐ (గూ×) టెక్నాలజీతో పనిచేసే వాయిస్ అసిస్టెంట్ ఉండనుంది. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ, 5-స్టార్ ఇండియన్ సేఫ్టీ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని గ్లోబల్ కె ఎన్‌హాన్స్‌డ్ ప్లాట్‌ఫామ్‌పై ఈ ఎస్‌యూవీని నిర్మించారు. టెక్నాలజీ, స్టైల్, భద్రత, కంఫర్ట్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టమవుతోంది.

రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

- 22ఏ జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ఉన్న ప్లాట్లు, భవనాలకు వర్తింపు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఆదేశాలు
- వేలాది మంది ఆస్తి యజమానులకు దక్కనున్న భారీ ఊరట

అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

హైదరాబాద్,సెప్టెంబర్24(సామాన్యుడి అస్త్రం)

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేరిన భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేలాది మంది ఆస్తి యజమానులకు భారీ ఊరట కల్పించింది. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ... జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, భవనాలకు రిజిస్ట్రేషన్లు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది.సాంకేతిక కారణాలు లేదా రెవెన్యూ వర్గీకరణల వల్ల 22ఏ జాబితాలో చేరినప్పటికీ, చట్టబద్ధమైన ప్రణాళికా సంస్థల నుంచి అనుమతులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయంతో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన ఆస్తుల యజమానులు ఇకపై నేరుగా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా, ఇతరులకు బదిలీ చేసేందుకు కూడా మార్గం సుగమమైంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని అనేక హౌసింగ్ కాలనీల నివాసితులకు ఈ నిర్ణయం పెద్ద ఉపశమనం కలిగించనుంది. చాలాకాలంగా స్తంభించిపోయిన స్థిరాస్తి లావాదేవీలు తిరిగి ఊపందుకుంటాయని భావిస్తున్నారు.

నవంబర్‌లో విశాఖ సదస్సు

- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం

సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం



అమరావతి,సెప్టెంబర్24(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని ఐదు కీలక ప్రాంతాల్లో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి, స్థానిక ప్రత్యేకతలకు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని దిశానిర్దేశం చేశారు.

ఫారం-6లో మార్పులపై
స్పష్టత ఇవ్వాలి..

- ఓటర్ల డేటా మార్పుల వెనుక అసలు నిజాలేంటి?
- ఎన్నికల కమిషన్పై మంత్రి పొన్నం తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశాలు ప్రజల్లో అనేక ప్రశ్నలను, అనుమానాలను కలిగిస్తున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఓటర్ల జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. గత 10 నెలల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖీబీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న అంశం తాజాగా వెలుగులోకి వచ్చిందని మంత్రి తెలిపారు. వారి అభ్యంతరాలు కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ, ఎన్నికల జాబితా సాఫ్ట్‌వేర్కు సంబంధించిన అంశాలను కూడా స్పృశిస్తున్నాయని చెప్పారు.

నిఖిత మృతి కేసులో బిగ్ ట్విస్ట్

- 21వ తేదీన ఓయో గదికి వచ్చిన నిఖిత, రవితేజ
- ఓయోలో నిఖిత అనుమానాస్పద మృతి



హైదరాబాద్,సెప్టెంబర్24,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లోని మాదాపూర్ ఓయో హోటల్‌లో విశాఖకు చెందిన నిఖిత అనుమానాస్పద మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన అనుమానితుడిగా ఉన్న శ్రీనివాస రవితేజ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలోని తన స్వగ్రామం ఏడుమెట్ల మర్రిపాలెంలో ఉన్న ఇంట్లో రవితేజ ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు.

ఏపీలో పలు విమానాల దారి మళ్లింపు

- ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలు
- విమానాల రాకపోకలకు అనుకూలంగా లేని వాతావరణం



అమరావతి,సెప్టెంబర్24,(సామాన్యుడి అస్త్రం)

తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో ఉత్తరాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. మరోవైపు భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా ఏపీలోని ప్రధాన విమానాశ్రయాలలో విమాన రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడింది. రన్‌వేలపై భారీగా నీరు చేరడం, దట్టమైన మేఘాలు ఆవరించడంతో విమానాశ్రయ అధికారులు పలు సర్వీసులను దారి మళ్లించడంతో పాటు మరికొన్నింటిని రద్దు చేశారు.

ఢిల్లీలో నారా లోకేశ్
పెట్టుబడుల వేట

- ఏపీలో పెట్టుబడుల కోసం ఢిల్లీలో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు
- కాకినాడలో గ్రీన్ అమ్మోనియా కేంద్రం ఏర్పాటుకు యారాకు ఆహ్వానం
- విశాఖలో టెక్నాలజీ, ఇంజనీరింగ్ సెంటర్ల ఏర్పాటుకు సిస్కో, శాప్‌లకు విజ్ఞప్తి



అమరావతి,సెప్టెంబర్24(సామాన్యుడి అస్త్రం),

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వ్యవసాయం, ఆగ్రో కెమికల్స్, ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, మౌలిక సదుపాయాల రంగాలకు చెందిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించాల్సిందిగా వారిని ఆహ్వానిస్తున్నారు.

బాలాపూర్‌కు ముందే
రికార్డు మోత

- రాజేంద్రనగర్ కీర్తి రిచ్‌మండ్‌లో కోటి దాటిన గణేశ్ లడ్డూ వేలం
- శక్తిమాన్ బృందం రూ.1.01 కోట్లకు లడ్డూ కైవసం
- గతేడాది ఇదే కమ్యూనిటీలో లడ్డూ రూ.2.31 కోట్లు పలికిన రికార్డు
- రేపు జరగనున్న బాలాపూర్ లడ్డూ వేలంపై ఉత్కంఠ
- గతేడాది బాలాపూర్ లడ్డూ ధర రూ.35 లక్షలుగా నమోదు



హైదరాబాద్,సెప్టెంబర్24(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో గణేశ్ లడ్డూ వేలం పాటలో మరోసారి భారీ ధర నమోదైంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కీర్తి రిచ్‌మండ్ గేటెడ్ కమ్యూనిటీలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన వేలంలో గణపతి లడ్డూ ఏకంగా రూ.1.01 కోట్లు పలికింది. ప్రతి ఏటా పోటాపోటీగా జరిగే ఈ వేలంలో ఈసారి శక్తిమాన్ బృంద సభ్యులు లడ్డూను కైవసం చేసుకున్నారు.కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో లడ్డూ వేలానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కమ్యూనిటీ వాసులు నాలుగు గ్రూపులుగా విడిపోయి ప్రతి ఏటా పోటీ పడుతుంటారు. ఈసారి కూడా అర్ధరాత్రి వరకు ఉత్కంఠభరితంగా సాగిన వేలంలో శక్తిమాన్ బృందం విజయం సాధించింది. గతేడాది (2025) ఇదే కమ్యూనిటీలో లడ్డూ రికార్డు స్థాయిలో రూ.2.31 కోట్లు పలకడం గమనార్హం. ఆ రికార్డుతో పోలిస్తే ఈసారి ధర తక్కువే అయినప్పటికీ, కోటి రూపాయల మార్క్‌ను దాటడం నగరంలో చర్చనీయాంశంగా మారింది.

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

- ఏపీ లిక్కర్ స్కామ్.. కీలక నిందితులకు బెయిల్
- రాజ్ కెసిరెడ్డి, వాసుదేవ రెడ్డిలకు ఊరట



అమరావతి,సెప్టెంబర్24,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం (లిక్కర్ స్కామ్) కేసులో కీలక నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు ఊరట లభించింది. ఈ కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు ఈడీ స్పెషల్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గురువారం ఈ మేరకు కోర్టు తీర్పు వెలువరించింది.బెయిల్ మంజూరు సందర్భంగా న్యాయస్థానం పలు కఠినమైన షరతులను విధించింది.

విశాఖను ముంచెత్తిన భారీ వర్షం

- కళింగపట్నం వద్ద తీరందాటిన వాయుగుండం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో దంచికొడుతున్న వర్షాలు



అమరావతి,సెప్టెంబర్24,((సామాన్యుడి అస్త్రం)


బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కళింగపట్నం వద్ద తీరం దాటింది. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వేకువజాము నుంచి పడుతున్న వర్షాలకు విశాఖపట్నం నగరం జలదిగ్బంధంలో చిక్కుకోగా, రికార్డు స్థాయిలో 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

రిజిస్ట్రేషన్లకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

- 22ఏ భూములపై కీలక నిర్ణయం..
- అక్రమాలపై విచారణకు శ్రీదేవసేన నేతృత్వంలో ప్రత్యేక కమిటీ

ఈ ప్రయోజనం పొందాలనుకునే యజమానులు సంబంధిత పత్రాలతో అధికారులకు దరఖాస్తు చేసుకుని, తమ ఆస్తులపై ఉన్న రిజిస్ట్రేషన్ ఆంక్షలను తొలగించుకోవచ్చని రెవెన్యూ శాఖ



సూచించింది. మరోవైపు, 22ఏ భూముల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చ అనంతరం ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన చైర్‌పర్సన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో రాజీవ్‌గాంధీ హనుమంతు, సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా ఈ కమిటీలో భాగస్వాములుగా ఉంటారు. 22ఏ భూముల విషయంలో జరిగిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఈ కమిటీ విచారణ చేపట్టనుంది. ఈ కమిటీ పరిధి కేవలం 22ఏ అంశానికే పరిమితం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఫారం-6లో మార్పులపై స్పష్టత ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి

ఫారం-6లో మార్పులపై స్పష్టత ఇవ్వాలి..

కొత్తగా ఓటు హక్కు పొందే పౌరులు ఉపయోగించే ఫారం-6లో ూ×=కు సంబంధించిన ప్రశ్నలను చేర్చడంపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. ఫారం-6 అనేది నిబంధనల ప్రకారం నిర్దేశించిన చట్టబద్ధమైన ఫారం అయితే, అందులో మార్పులు చేయడానికి ఏ ప్రక్రియ అనుసరించారు? ఎవరి అనుమతితో మార్పులు చేశారు? ఆ మార్పులకు చట్టపరమైన ఆధారం ఏమిటి? అనే విషయాలను ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందే యువతకు ఎలాంటి అనవసర ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఫారం-6లో చేసిన మార్పులపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఎన్నికల సంఘం దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని కోరారు.

పారదర్శకత అవసరం..

ఐటీ వ్యవస్థ ద్వారా ఓటర్ల డేటాలో మార్పులు చేసే విధానం ఉంటే, క్షేత్రస్థాయిలో చట్టబద్ధమైన అధికారాలు కలిగిన ుశ్రీవషిశీతీుశ్రీ =వస్త్రఅర్‌తీఖ్‌అశీఅ ూటటఅఎవతీం (ుు=ూం) పాత్ర, వారి పర్యవేక్షణ, బాధ్యత ఏమిటో ఎన్నికల సంఘం స్పష్టం చేయాలని మంత్రి అన్నారు. ఓటర్ల డేటా ఎవరు మార్చారు? ఎప్పుడు మార్చారు? ఏ కారణంతో మార్చారు? ఏ అధికారి అనుమతితో మార్చారు? అనే వివరాలకు ఆడిట్ ట్రయల్



ఉండాలని, అవసరమైన మేరకు ఆ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రీకృత డిజిటల్ వ్యవస్థల విషయంలో భద్రతా ప్రమాణాలు, అధికారాల విభజన, జవాబుదారీతనం వంటి అంశాలపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై ఎన్నికల కమిషనర్లు కూడా ఆందోళనలు వ్యక్తం చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయని తెలిపారు.

ఓటర్ల పేర్ల తొలగింపుపై పూర్తి వివరాలు వెల్లడించాలి..

ూ×= ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాల నుంచి తొలగించబడినట్లు నివేదికలు వెలువడ్డాయని మంత్రి పేర్కొన్నారు. అయితే పేర్ల తొలగింపు ఏ కారణాలపై జరిగింది? ఎంతమంది పేర్లు తొలగించారు? ఎంతమంది అభ్యంతరాలు తెలిపారు? ఎన్ని పేర్లు తిరిగి చేర్చారు? అనే పూర్తి వివరాలను రాష్ట్రాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘం బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలు నిజమా? కాదా? అనే విషయం రాజకీయ వాదోపవాదాల ద్వారా తేలకూడదని, ఓటర్ల జాబితాకు సంబంధించిన పూర్తి డేటా, తొలగింపుల వివరాలు, కొత్తగా చేర్చిన పేర్లు, అభ్యంతరాలు, అప్పీళ్ల పరిష్కారం వంటి సమాచారాన్ని ప్రజల ముందుంచడం ద్వారా వాస్తవాలు స్పష్టమవుతాయని మంత్రి అన్నారు. ఎన్నికల సంఘం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న అనుమానాలకు తావులేకుండా వ్యవహరించాలి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలోని ఎన్నికల సంఘం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తకుండా, ప్రతి నిర్ణయం చట్టబద్ధంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అదే సమయంలో, ఎన్నికల సంఘం అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఏకాభిప్రాయంతోనే జరిగాయని ఎన్నికల సంఘం వర్గాలు స్పష్టం చేసిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తూ, వివిధ స్థాయిల్లో నమోదైన అభ్యంతరాలపై పూర్తి వివరాలను బహిరంగపరచడం ద్వారా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడబడేలా ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అర్హుడైన ఓటరు పేరు కూడా పొరపాటున తొలగించకుండా చూడటం ఎంత ముఖ్యమో, అనర్హమైన పేర్ల విషయంలో చట్టం, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన రాజ్యాంగ హక్కు అని, అందువల్ల ఓటర్ల జాబితా తయారీ, సవరణ, పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, డేటా మార్పులు వంటి ప్రతి దశలో పారదర్శకత, చట్టబద్ధత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

బాలాపూర్‌కు ముందే రికార్డు మోత..

మొదటి పేజి తరువాయి

గతేడాది (2025) ఇదే కమ్యూనిటీలో లడ్డూ రికార్డు స్థాయిలో రూ.2.31 కోట్లు పలకడం గమనార్హం. ఆ రికార్డుతో పోలిస్తే ఈసారి ధర తక్కువే అయినప్పటికీ, కోటి రూపాయల మార్క్‌ను దాటడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. స్వామివారి లడ్డూను దక్కించుకోవడం వల్ల శుభం, ఐశ్వర్యం కలుగుతాయనే బలమైన విశ్వాసంతో భక్తులు ఎంతటి ధరకైనా వెనుకాడటం లేదు. హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలలో లడ్డూ వేలం పాటలు కోట్లలో జరుగుతుండగా, ఇప్పుడు అందరి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే బాలాపూర్ లడ్డూ



వేలంపై కేంద్రీకృతమైంది. రేపు చారిత్రక బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం జరగనుంది. 1994లో కేవలం రూ.450తో మొదలైన ఈ వేలం ప్రస్థానం, మూడు దశాబ్దాల్లో లక్షల రూపాయలకు చేరింది. గతేడాది బాలాపూర్ లడ్డూను కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకోగా, 2024లో రూ.30.01 లక్షలు పలికింది. ఈసారి పూరీ జగన్నాథ ఆలయ నమూనాలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన బాలాపూర్ గణపయ్య లడ్డూ (21 కిలోలు) కొత్త రికార్డు సృష్టిస్తుందా? అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. గేటెడ్ కమ్యూనిటీలలో కోట్లలో ధర పలుకుతున్న నేపథ్యంలో బాలాపూర్ లడ్డూ ఆ రికార్డులను అందుకుంటుందా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. బాలాపూర్ వేలం అనంతరం జరిగే గణేశుడి శోభాయాత్రతోనే నగర నిమజ్జనం ప్రారంభం కావడం ఆనవాయతీ.

ఢిల్లీలో నారా లోకేశ్ పెట్టుబడుల వేట

మొదటి పేజి తరువాయి

కాకినాడలో గ్రీన్ అమ్మోనియా కేంద్రం: యారాకు లోకేశ్ ఆహ్వానం

పర్యటనలో భాగంగా, నార్వేకు చెందిన ప్రముఖ ఎరువులు, అమ్మోనియా తయారీ సంస్థ యారా ఇంటర్నేషనల్ పబ్లిక్ ఎఫైర్స్ హెడ్ వైశాలి చోప్రాతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాకినాడలో గ్రీన్-అమ్మోనియా తయారీ, ఎగుమతి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ అవసరాలను తీర్చడానికి ప్రత్యేక ఎరువుల మిశ్రమం, సూక్ష్మపోషకాల ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అంతేకాకుండా, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంట-పోషణ సాంకేతికత, డిజిటల్ వ్యవసాయ కేంద్రాన్ని నెలకొల్పాలని కోరారు. దీనిపై వైశాలి చోప్రా స్పందిస్తూ, యారా ఇండియా ఇప్పటికే 17 రాష్ట్రాల్లో 1500 అవుట్‌లెట్ల ద్వారా 5.5 మిలియన్ల రైతులకు డిజిటల్‌గా సేవలు అందిస్తోందని తెలిపారు. యూపీలోని బాబ్రాలా కాంప్లెక్స్ ద్వారా ఏటా 1.6 మిలియన్ టన్నుల యూరియా, 0.66 మిలియన్ టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

గోద్రెజ్ ఆగ్రో కెమికల్ యూనిట్‌కు ఏపీ అనువైనది

ప్రముఖ పారిశ్రామిక సంస్థ గోద్రెజ్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామితోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. గోద్రెజ్ అనుబంధ సంస్థ అజ్‌టెక్ లైఫ్‌సైన్సెస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆగ్రో కెమికల్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ కోరారు. రెడీ టు ఈట్ పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, సమాధాన్ కేంద్రాలను విస్తరించాలని సూచించారు. దీనికి రాకేశ్ స్వామి స్పందిస్తూ, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇప్పటికే భారతదేశంలో అతిపెద్ద ఆయిల్ పామ్ ప్రాసెసర్‌గా ఉందని గుర్తుచేశారు. గత ఏడాది నవంబర్‌లో ఏపీలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, సమాధాన్ కేంద్రాల ఏర్పాటు కోసం రూ.70 కోట్లతో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ద్వారకా తిరుమల మండలంలో రూ.210 కోట్ల పెట్టుబడితో మిఠాయి, కోకో బటర్ తయారీ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని స్వామి హామీ ఇచ్చారుఏపీలో డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్: శాప్ (ూూూా)తో భేటీ

జర్మనీకి చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ శాప్ (ూూూా) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లవ్‌నీష్ చనానాతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ గవర్నెన్స్, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ూవీజు) డిజిటలైజేషన్, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా ఒక 'డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు ూూూా నైపుణ్యాలు, సర్టిఫికేషన్ అందించేందుకు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్‌తో కలిసి పనిచేయాలని సూచించారు.

దీనిపై చనానా స్పందిస్తూ, భారత్‌లో శాప్ ల్యాబ్స్ తమకు రెండవ అతిపెద్ద ఆర్‌ండీ హబ్ అని, బెంగళూరులో 15 వేల సీట్లతో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులకు సాంకేతిక సేవలు అందిస్తున్నామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు. స్టార్టప్‌ల ప్రోత్సాహానికి భాగస్వాములు కండి: మాస్టర్‌కార్డ్‌కు లోకేశ్ విజ్ఞప్తిగ్లోబల్ పేమెంట్స్ టెక్నాలజీ దిగ్గజం మాస్టర్‌కార్డ్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ లాహిరితో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

నిఖిత మృతి కేసులో బిగ్ ట్విస్ట్

మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కేజీహెచ్‌లో రవితేజకు వైద్యులు చికిత్స అందిస్తుండగా అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పరవాడ పోలీసులు మాదాపూర్ పోలీసులకు సమాచారం అందించారు.

కేసు నేపథ్యం:

విశాఖపట్నానికి చెందిన నిఖిత, రవితేజలు సెప్టెంబర్ 21న మాదాపూర్ సిద్దిఖీనగర్‌లోని ఓయో హోటల్‌లో గది తీసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున నిఖిత అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కొండాపూర్ అపోలో ఆసుపత్రికి తరలించగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అయితే నిఖిత ముఖం, తలపై తీవ్ర గాయాలు ఉండటం, హోటల్ గదిలోని గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు, మద్యం సీసాలను క్లూస్ టీమ్ గుర్తించడంతో ఇది హత్యేనని అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆసుపత్రిలో నిఖిత మరణించిందని తెలిసిన వెంటనే రవితేజ అక్కడి నుంచి పరారై ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలోనే అతడు స్వగ్రామంలో ఆత్మహత్యాయత్నం చేశాడు. ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మాదాపూర్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

నవంబర్‌లో విశాఖ సదస్సు..

ఎంఎస్ఎంఈలకు పెద్దపీట.. వినూత్న కార్యక్రమాలు

ఈసారి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందులో భాగంగా, భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలోని 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపనలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో 'ఎంఎస్ఎంఈ షోకేస్' ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శించాలని, స్టార్టప్‌లకు పెట్టుబడులు సమకూర్చేందుకు 'షార్క్ ట్యాంక్' తరహా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని వినూత్న సూచన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఈ ప్రాంతీయ సదస్సులకు అనుసంధానించాలని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక స్ఫూర్తిని నింపేందుకు 7వ తరగతి నుంచే పాఠ్యాంశాల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌ను చేర్చాలని, 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని ఆదేశించారు.

పాత ఒప్పందాల వేగవంతంపై దృష్టి

సమీక్ష సందర్భంగా, గతంలో కుదిరిన ఒప్పందాలను (ఎంవోయూ) వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడంపై సీఎం ప్రధానంగా దృష్టి సారించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఎంవోయూలు కుదిరాయని అధికారులు వివరించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కన్వర్ట్ అయ్యాయని, 247 ప్రాజెక్టుల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్) తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన వాటిలో 75 శాతం ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా పనిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

రీజినల్ కాన్ఫరెన్స్‌ల షెడ్యూల్ ఖరారు

రాష్ట్రంలోని ఐదు నగరాల్లో అక్టోబర్ 7 నుంచి 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు జరగనున్నాయి.
అక్టోబర్ 7 (విశాఖపట్నం): ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా, మెడ్‌టెక్.
అక్టోబర్ 12 (కాకినాడ): మారిటైమ్, షిప్ బిల్డింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వా ఎగుమతులు.
అక్టోబర్ 16 (గుంటూరు): గవర్నెన్స్, రాజధాని నిర్మాణం, క్వాంటం వ్యాలీ, అర్బన్ ఇన్‌ఫ్రా.
అక్టోబర్ 23 (అనంతపురం): ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం.
అక్టోబర్ 26 (తిరుపతి): టూరిజం, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ.
ఈ ప్రాంతీయ సదస్సుల్లోనే చాలా వరకు ఎంవోయూలు పూర్తవుతాయని, ప్రధాన సదస్సులో మాత్రం కీలక ప్రాజెక్టులు, ఉన్నత స్థాయి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విశాఖను ముంచెత్తిన భారీ వర్షం

మొదటి పేజి తరువాయి

విశాఖలోని ప్రధాన రహదారులు జలమయం కావడంతో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది. డ్రైనేజీలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. వాయుగుండం తీరం దాటినప్పటికీ భూభాగంపై ప్రభావం కొనసాగుతుండటంతో రాగల కొన్ని గంటల్లో ఉత్తరాంధ్రలో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జీవీఎంసీ, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపడుతుండగా, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

ఏపీలో పలు విమానాల దారి మళ్లింపు

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి దారి మళ్లించగా, హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్లాల్సిన స్టార్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. వాతావరణ పరిణామాలు అనుకూలించని దృష్ట్యా ప్రయాణికులు తమ విమాన సమయాలు, రాకపోకల తాజా సమాచారాన్ని ఆయా ఎయిర్‌లైన్స్ సంస్థల ద్వారా ముందస్తుగా సరిచూసుకోవాలని విమానాశ్రయ అధికారులు విజ్ఞప్తి చేశారు.



ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలం



పరిష్కారాలు కనుగొనే ఎకోసిస్టం తెలంగాణలో సృష్టించాలి
ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
హైదరాబాద్‌లో రైజ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 సామాన్యుడి అస్త్రం

భారతదేశాన్ని లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా హెల్ ఆర్క్ రూపొందించిన కొత్త ఆలోచనా పత్రాన్ని ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన రైజ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2026(లో ఆయన పాల్గొన్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో వర్చువల్గా, గురువారం ప్రత్యక్షంగా నిర్వహించారు.మూడు రోజుల కార్యక్రమంలో నోవో నార్డిస్క్, కేర్లాన్ గ్లోబల్ సొల్యూషన్స్, ఒపెల్లా, థర్మో ఫిషర్ సైంటిఫిక్, రోష్, డెలాయిట్, బోష్, మెడ్ట్రానిక్, శాండో జ్, ఫోర్బేస్కేర్, బయోస్టేట్, క్రిస్పర్ బిట్స్, మెడ్జీనోమ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'రైజ్ ఆరోగ్య, లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, జీసీసీలు, పరిశోధన, ఆవిష్కరణ రంగాలకు చెందిన కీలక నాయకులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ పాత్ర గణనీయంగా మారుతున్న ఈ సమయంలో ఇది జరుగుతుండటం మరింత ప్రాధాన్యత కలిగిన విషయం.ఈ తదుపరి దశకు హైదరాబాద్ ప్రత్యేకంగా అనుకూలంగా ఉంది. బలమైన లైఫ్ సైన్సె స్ ఎకోసిస్టమ్, లోతైన సాంకేతిక మరియు ఇంజినీరింగ్ ప్రతిభ, అలాగే పరస్పరం అనుసంధానమవుతున్న ఆవిష్కరణల వాతావరణం హైదరాబాద్కు ఉన్నాయి. ఈ బలాలను ఒకచోట చేర్చి, శాస్త్రం, సాంకేతికత, ప్రతిభ, పరిశ్రమలు కలిసి వాస్తవ సమస్యలకు పరిష్కారాలు కనుగొనే ఎకోసిస్టమ్ను తెలంగాణలో సృష్టించడం మన ముందున్న అవకాశం' అని అన్నారు.కాగా లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ జీసీసీలకు భారతదేశాన్ని వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దడం అనే సంక ల్పంతో హెల్త్ ఆర్క్ రూపొందించిన ప్రచురణలో భారత్‌లో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ జీసీసీల అభివృద్ధి, రెగ్యులేటరీ అఫైర్స్, క్లినికల్ డెవలప్మెంట్, మెడికల్ అఫైర్స్, క్వాలిటీ, అనలిటిక్స్, డిజిటల్, ఏఐ వంటి అధునాతన సామర్థ్యాల నిర్మాణంపై వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఆర్క్ వ్యవస్థాపకుడు, సీఈవో పురవ్ గాంధీ మాట్లాడుతూ.. జీసీసీలపై చర్చ కేవలం భారత్‌కు మరిన్ని పనులు తరలించడానికే పరిమితం కాకుండా, ఇక్కడ అధిక విలువ కలిగిన సామర్థ్యాలను నిర్మించడం, గ్లోబల్ బాధ్యతలు చేపట్టగల బృందాలను అభివృద్ధి చేయడం వైపు మారుతోందన్నారు.కార్యక్రమంలో హెల్ ఆర్క్ సహ వ్యవస్థాపకుడు, ప్రెసిడెంట్ సుదీప్ కృష్ణ, నోవో నార్డిస్క్ ఇండియా జీసీసీ మేనేజిం గ్ డైరెక్టర్ జాన్ డాబర్, రోష్ సర్వీసెస్ అండ్ సొల్యూషన్స్, ఇండియా జనరల్ మేనేజర్ నిల య్ శాస్త్రి, ఒపెల్లా జీసీసీ స్ట్రాటజీ అండ్ సర్వీసెస్ గ్లోబల్ హెడ్ చాందని పాల్షేత్కర్, ఏఐజీ హాస్పిటల్స్ డైరెక్టర్ జీవీ రావు, హెల్త్మేర్, లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, పరిశోధన పాల్గొన్నారు. ఏఐ, అనలిటిక్స్, ఇంజినీరింగ్, జెనోమిక్స్, బయోటెక్నాలజీ రంగాలను ఉపయోగించి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయగల ప్రభావంగా ఎలా మార్చాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు.

గణేశ్ నిమజ్జనానికి భాగ్యనగరం సిద్ధం

భారీగా భద్రతా బలగాల మోహరింపు
ట్రాఫిక్ ఆంక్షలు అమలు
మధ్యాహ్నంలోపే ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 24సామాన్యుడి అస్త్రం

: గణపయ్యల నిమజ్జన() మహోత్సవానికి భాగ్యనగరం సర్వసిద్ధమైంది. నగర నలుమూలల నుంచి వేలాది విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు చుట్టుపక్కల చెరువులు, కుంటల వైపు శోభాయాత్రగా తరలివెళ్తున్నాయి. శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా సీపీ కంట్రోల్ రూమ్(ఆధ్వర్యంలో పటిష్ఠమైన ఏర్పా ట్లుచేశారు.ప్రసిద్ధ ఖైరతాబాద్ గణనాథునిడి)కి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ముగింపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని శోభాయాత్రకు సిద్ధం చేసే పని లో నిమగ్నం అయ్యారు. నిమజ్జనానికి విజయవాడ నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక లష్కర్లు ఖైరతాబాద్ నాథుడు శోభాయాత్రగా కదలనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం లోపే నిమజ్జనం చేయనున్నారు. కాగా నిమజ్జన మార్గాల్లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేలాది సీసీ కెమెరాలు, డ్రోన్లతో పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ప్రధాన కూడళ్లు, హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో సీసీ నిఘాను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించారు. 26 బృందాలతో షీ టీమ్స్ నిఘా ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా దుర్గం చెరువులో విగ్రహాల నిమజ్జనాన్ని పూర్తిగా నిషేధించారు. భక్తులు సమీపంలోని బేబీ పాండ్లలోనే నిమజ్జనం చేయాలని సూచించారు. శుక్రవారం ఉదయం 6 నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు, కల్లు కాంపౌండ్లు మూసివేసి ఉంటాయని అధికారులు తెలిపారు.బాలాపూర్, చార్మినార్, అబిడ్స్, బషీర్‌బాగ్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్ వైపు సాగే ప్రధాన శోభాయాత్ర మార్గాల్లో సాధారణ వాహనాలపై ఆంక్షలు విధించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ వందలాది ప్రత్యేక బస్సులను, మెట్రో రైలు అర్ధరాత్రి వరకు ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 14న ఘనంగా ప్రారంభమైన బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి.

ప్రపంచ స్థాయికి తెలంగాణ బ్రాండ్

అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి
ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పెట్టుబడులు పెంచాలి
పర్యాటకంతో ఉపాధి, ఆదాయ వనరులు సృష్టించాలి
అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 సామాన్యుడి అస్త్రం



తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కా ర్యాచరణ రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క(), పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు(అధికారులను ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి అంటే కేవలం పర్యాటక ప్రదేశాల అభివృద్ధి మాత్రమే కాదని, తెలంగాణ బ్రాండ్‌ను ప్ర పంచానికి పరిచయం చేయాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెం చుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని కొత్త స్థాయి కి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గురువారం ప్రజాభవన్‌లో పర్యాటక, సాం స్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్ పార్ట్‌నర్ షిప్(పీపీపీ) విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ మేరకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని సమకూర్చే విధ ంగా ఆస్తులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణలో టెంపుల్ టూ రిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత స్థాయిలో బ్రాండింగ్, మా ర్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యా టక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రైవేట్ రంగా న్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

పెట్టుబడులకు అనుకూల వాతావరణం..

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు.ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సం స్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని స మావేశంలో చర్చించారు. విద్యార్థులను చా రిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై వారికి అవగాహన క ల్పించాలని సూచించారు.పర్యాటక రంగంపై చిన్న వయసు నుంచే ఆసక్తి పెంచడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విషయం లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి అధికారులకు సూచించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దీత కాల వ్యవధిలో కార్యాచరణ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం పెంచడం ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రెటరీ స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

2030 నాటికి 'జీరో పావర్టీ'



2033 వరకు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం
కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయం
జిల్లాలవారీగా ప్రణాళికలకు రూపకల్పన
డిప్యూటీ సీఎం భట్టి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 సామాన్యుడి అస్త్రం

రాష్ట్రాన్ని దీర్ఘకాలిక అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణకు పదును పెట్టింది. 2030 నాటికి పేదరిక రహిత రాష్ట్రం, 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించింది. అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో చర్చించారు.తెలంగాణ రాజకీయాలుఅభివృద్ధి ప్రణాళికల అమలును మరింత బలోపేతం చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని పెంచడం, ఫలితాలను నిరంతరం పర్యవేక్షిం చే వ్యవస్థల ఏర్పాటుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుచేయనున్నారు. ప్రాధా న్యతాభివృద్ధి కార్యక్రమాలకు వ్యూహాత్మక ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, పురోగతిని వేగవంతం చేయడం వంటి బాధ్యతలను పీఎంయూ నిర్వహించనుంది.'జీరో పావర్టీ' రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక, లక్ష్యిత కార్యక్రమాలను అమలు చేయనున్నారు. పేదరికానికి గురయ్యే కుటుంబాలను గుర్తించి, వారికి అం దాల్సిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడంతో పాటు స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్ట నున్నారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వేగవంతమైన, కేంద్రీకృత అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించనున్నారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు, సమ్మిళి త అభివృద్ధికి కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు వివిధ రంగాల్లో పరిజ్ఞానం కలిగిన నిపుణులు, కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు.వ్యూహాత్మక ప్రణాళిక, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్ సపోర్ట్, సామర్థ్య నిర్మాణం, పర్యవేక్షణ, కీలక అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలుకు ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించారు. రాష్ట్రస్థాయి అభివృద్ధి లక్ష్యాలను జిల్లాల స్థాయిలో కొలిచే వీలున్న ఫలితాలుగా మార్చేందుకు సమగ్ర జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సమా వేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమా ర్ సుల్తానియా, ఆర్థిక ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌర వ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రణయ్ పరువు హత్య కేసులో దోషి అబ్దుల్ బారి మృతి

ఈ కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న బారి
ప్రధాన నిందితుడు మారుతీరావు గతంలోనే ఆత్మహత్య
అమృతను కులాంతర వివాహం చేసుకున్నందుకు ప్రణయ్ హత్య

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న దోషి అబ్దుల్ బారి (50) గురువారం మృతి చెందాడు. హైదరాబాద్‌లోని చర్లపల్లి కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న అతడికి మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బారి మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెరుమాళ్ల ప్రణయ్ కుమార్‌ని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో ఆమె తండ్రి, వ్యాపారవేత్త మారుతీరావు సుమారు రూ. కోటి సుపారీ ఇచ్చి ఈ హత్య చేయించినట్లు అభియోగాలు నమోదయ్యాయి.

రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసనకు అపోలోలో కొత్త బాధ్యతలు



అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఉపాసన నియామకం
దేశవ్యాప్తంగా ఆసుపత్రుల విస్తరణ, అభివృద్ధి బాధ్యతలు స్వీకరణ
సుమారు రూ.8,600 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ప్రాజెక్టులకు నేతృత్వం
తాతయ్య ప్రతాప్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళతానని ఉపాసన వెల్లడి
కార్పొరేట్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫామ్ 'యూఆర్‌లైఫ్' వ్యవస్థాపకురాలిగా కొనసాగింపు

హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

ప్రముఖ హెల్త్‌కేర్ సంస్థ అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో కీలక నియామకం జరిగింది. అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్‌గా, మెగాస్టార్ చిరంజీవి కోడలిగా, నటుడు రామ్ చరణ్ అర్ధాంగిగా సుపరిచితురాలైన ఉపాసన కొణిదెల, తాజాగా అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా అపోలో గ్రూప్ చేపడుతున్న భారీ విస్తరణ కార్యక్రమాలకు ఆమె ఇకపై నాయకత్వం వహించనున్నారు.ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం సుమారు రూ.8,600 కోట్ల భారీ పెట్టుబడితో తమ నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలో ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా భారతదేశవ్యాప్తంగా కొత్త ఆసుపత్రుల నిర్మాణం, ప్రస్తుత ఆసుపత్రుల ఆధునికీకరణ వంటి ప్రాజెక్టులను ఉపాసన పర్యవేక్షిస్తారు. ముఖ్యంగా రోగులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా హాస్పిటల్ డిజైన్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. యాజమాన్యంతో, ప్రాజెక్ట్ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడం ఆమె ప్రధాన బాధ్యతగా ఉంటుంది.ఈ నియామకంపై ఉపాసన స్పందిస్తూ.. తన తాతయ్య, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని తెలిపారు. "ప్రపంచ స్థాయి వైద్యాన్ని భారతదేశంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నది ఆయన కల. మేము నిర్మించే ప్రతి ఆసుపత్రిలో, అభివృద్ధి చేసే ప్రతి సౌకర్యంలో ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చూడటమే నా బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. మంచి హాస్పిటల్ డిజైన్ అనేది రోగులకు సులువుగా దారి చూపడమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ, వైద్య బృందాలు సమర్థవంతంగా చికిత్స అందించడానికి వీలు కల్పించాలని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా కొత్త బాధ్యతలు చేపట్టినా, ఉపాసన తన ఇతర కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తారు. డిజిటల్ వెల్‌నెస్, కార్పొరేట్ హెల్త్‌కేర్ వేదిక అయిన 'యూఆర్‌లైఫ్' (ఖuఅటవ) వ్యవస్థాపకురాలిగా, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆమె వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో అపోలో గ్రూప్ సీఎస్ఆర్ కార్యకలాపాల్లో కూడా చురుగ్గా పాల్గొంటారు. ఆమె నియామకం అపోలో విస్తరణ ప్రణాళికలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

'ఎన్నికలకు సిద్ధం అవుతా'.. సుప్రీం తీర్పుపై దానం నాగేందర్



సుప్రీం తీర్పును గౌరవిస్తున్నానన్న దానం
న్యాయపోరాటం చట్టపరంగానే చేశానని వెల్లడి
ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధమని ప్రకటన
ప్రజల ఆశీర్వాదం కోరతానన్న దానం
ఖైరతాబాద్ ఉప ఎన్నికకు మార్గం సుగమం

హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా గౌరవిస్తున్నానని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ పట్ల ఉన్న గౌరవంతోనే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. "కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను" అని దానం నాగేందర్ పేర్కొన్నారు.ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు. ప్రజల మద్దతు తనకే ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. దీనిపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించి ఖైరతాబాద్ సీటు ఖాళీ అయినట్లు పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. నేడు అత్యున్నత న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది.

హైదరాబాదులో ఘనంగా షర్మిల కుమార్తె నిశ్చితార్థం.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

షర్మిల ఇంట మొదలైన పెళ్లిసందడి
అంజలి వెడ్స్ రఘు
హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో నేడు నిశ్చితార్థం
సతీసమేతంగా హాజరైన రేవంత్ రెడ్డి
కాబోయే వధూవరులకు ఆశీస్సులు

హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆమె కుమార్తె అంజలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల నిశ్చితార్థ వేడుక గురువారం హైదరాబాద్ శివారులోని కొత్వాల్‌గూడలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆయన ఆశీర్వదించారు.ఈ నిశ్చితార్థ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు. నూతన జంటకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల మధ్య ఈ వేడుక వైభవంగా జరిగింది.కాగా, తన కుమార్తె వివాహానికి సంబంధించిన కీలక తేదీలను షర్మిల కొద్ది రోజుల క్రితమే స్వయంగా ప్రకటించారు. సెప్టెంబర్ 24న నిశ్చితార్థం, నవంబర్ 25న వివాహం, డిసెంబర్ 5న రిసెప్షన్ ఉంటుందని ఆమె ఎక్స్ వేదికగా వెల్లడించారు. వివాహ వేడుకకు సంబంధించిన మొదటి ఆహ్వాన పత్రికను ఇడుపులపాయలోని తన తండ్రి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఘాట్ వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ క్రమంలో, వివాహ ఆహ్వానం కోసం తన సోదరుడు వైఎస్ జగన్‌ను కలవడంపై వస్తున్న రాజకీయ ఊహాగానాలను షర్మిల ఖండించారు. తన కుమార్తె వివాహానికి అన్ని రాజకీయ పార్టీల అధినేతలను ఆహ్వానిస్తానని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణాలు చూడవద్దని ఆమె స్పష్టం చేశారు.

తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్.. తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్



బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు
ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు
ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్
దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం


హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

బీజేపీ తమ సంస్థాగత నిర్మాణంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, సంయుక్త ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కూడా కొత్త బాధ్యులను కేటాయించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌ను నియమించారు. ఆయన హైదరాబాద్ కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సంయుక్త సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కేంద్రంగా పనిచేసేందుకు దశరథ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ మార్పుల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.జాతీయ స్థాయిలోనూ పలు కీలక నియామకాలు జరిగాయి. జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను నియమించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా రాష్ట్రాల బాధ్యతలు అప్పగించారు. ఆయన ముంబై కేంద్రంగా పనిచేస్తారు. మరో జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా సౌదాన్ సింగ్‌ను నియమించి, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కేటాయించారు.

ఇక ఇతర రాష్ట్రాల విషయానికొస్తే..

మహారాష్ట్రకు అజయ్ జమ్వాల్, బీహార్‌కు భిఖూభాయ్ దల్సానియా, ఝార్ఖండ్‌కు పవన్ సాయి, గుజరాత్‌కు రత్నాకర్, ఉత్తరాఖండ్‌కు ఫణీంద్రనాథ్ శర్మ, పంజాబ్-చండీగఢ్‌కు మంత్రి శ్రీనివాసులు, ఉత్తరప్రదేశ్‌కు ధరమ్‌పాల్, పశ్చిమ బెంగాల్‌కు అమితాబ్ చక్రవర్తిని రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు రవీంద్ర రాజు, హిమాచల్ ప్రదేశ్‌కు సిద్ధార్థన్, ఢిల్లీ-హర్యానాకు పవన్ రాణా, ఛత్తీస్‌గఢ్‌కు కరమ్‌వీర్, మధ్యప్రదేశ్‌కు చంద్రశేఖర్, ఒడిశాకు మానస్ మహంతిని నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలకు సంబంధించిన సర్క్యులర్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ అన్ని రాష్ట్ర శాఖలకు పంపించారు.

దానం కేసులో సుప్రీం తీర్పు పార్టీలన్నింటికీ ఓ గుణపాఠం.. ఫిరాయింపులపై నారాయణ విమర్శలు



దానం వ్యవహారంలో సుప్రీం తీర్పును స్వాగతించిన సీపీఐ నారాయణ
ఫిరాయింపులపై అన్ని పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
బీజేపీ, బీజేపీ సైతం ఫిరాయింపులను ప్రోత్సాహించాలని విమర్శలు
ఫిరాయింపుల వల్ల ప్రజాస్వామ్యానికే నష్టమని వ్యాఖ్య
ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని సూచన

హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

దానం నాగేందర్ అనర్హత కేసులో సుప్రీంకోర్టు తీర్పు పార్టీ ఫిరాయింపులపై కీలక సందేశం ఇచ్చిందని సీపీఐ సీనియర్ నేత కె.నారాయణ అన్నారు. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునే అవసరం లేదని స్పష్టం చేసింది. 2023లో బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై అనర్హత వేటు పడింది. ఈ తీర్పును ఒక్క దానం నాగేందర్ వ్యవహారానికే పరిమితం చేయకూడదని నారాయణ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆత్మపరిశీలన జరగాలని సూచించారు. తీర్పు వెలువడిన వెంటనే బీజేపీ సంబరాలు చేసుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో పార్టీ మార్పులను ప్రోత్సహించిన చరిత్ర బీజేపీకి కూడా ఉందని విమర్శించారు. ఇప్పుడు ఫిరాయింపులపై నీతులు చెప్పడం సరికాదని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేల చేరికలపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని నారాయణ పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు గతంలో చేసిన ఫిరాయింపులపై పరస్పరం ఆరోపణలు చేసుకోవడం కంటే తమ వైఖరిని సమీక్షించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల వల్ల చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దానం నాగేందర్ కేసులో వచ్చిన తీర్పు భవిష్యత్ ఫిరాయింపు కేసులకు మార్గదర్శకంగా నిలవాలని నారాయణ ఆకాంక్షించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు పడేలా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి మార్పులు వస్తేనే పార్టీ మారే రాజకీయాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

కోటీశ్వరులతో కిక్కిరిసిపోతున్న చంచల్‌గూడ జైలు!

ఏసీబీకి చిక్కుతున్న వందల కోట్ల అవినీతి తిమింగలాలు
ఇటీవల నిమ్స్ అధికారి సహా పలువురు అరెస్ట్
లంచం, అక్రమాస్తుల కేసుల్లో పెరుగుతున్న అరెస్టులు



హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు ఇప్పుడు 'కోటీశ్వరుల జైలు'గా మారిపోయింది. వందల కోట్ల రూపాయల అక్రమాస్తులు కూడబెట్టి, అవినీతికి పాల్పడి ఏసీబీకి పట్టుబడుతున్న బడా అధికారులు ఇప్పుడు ఈ జైలుకే చేరుతున్నారు. దీంతో ఒకప్పుడు సాధారణ ఖైదీలతో ఉండే ఈ జైలు, ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తులున్న వారితో నిండిపోతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తాజాగా, నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్ ఆదాయానికి మించి రూ.100 కోట్ల ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలుకు చేరారు. కొన్ని రోజుల క్రితమే డీఎస్పీ భీంరెడ్డి కూడా వంద కోట్లకు పైగా అక్రమాస్తుల కేసులో ఏసీబీకి చిక్కి ఇక్కడికే వచ్చారు. వీరే కాకుండా, ల్యాండ్ అండ్ సర్వే విభాగం డిప్యూటీ డైరెక్టర్ నరహరిరావు సైతం రూ.100 కోట్లకు పైగా ఆస్తుల కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. ఇలా పోలీసు, రెవెన్యూ, వైద్య, ఇంజనీరింగ్ వంటి పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఏసీబీ వలలో చిక్కి చంచల్‌గూడ జైలుకు చేరుతున్నారు. అవినీతి కేసుల్లో ప్రధానంగా రెండు రకాలుగా అధికారులు పట్టుబడుతున్నారు. ఒకటి, చేయాల్సిన పనికి నేరుగా లంచం డిమాండ్ చేయడం. రెండోది, ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టడం. ఈ రెండు కేసుల్లోనూ పక్కా ఆధారాలతో ఏసీబీ అధికారులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. కోర్టు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో, వారందరికీ చంచల్‌గూడ జైలు తాత్కాలిక నివాసంగా మారుతోంది. ఓ విచిత్రమైన ఘటనలో, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్-జైలులో డిప్యూటీ జైలర్‌గా పనిచేసిన దేవేందర్, ఓ ఖైదీ నుంచి రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. గంటల వ్యవధిలోనే.. అధికారిగా పనిచేసిన అదే జైలులో ఆయన ఖైదీగా మారాల్సి వచ్చింది. ఒకప్పుడు అధికారం, విలాసవంతమైన జీవితం గడిపిన ఈ అధికారులు.. ఇప్పుడు జైలు గోడల మధ్య విచారణ ఖైదీలుగా కాలం గడుపుతున్నారు.

వరంగల్ విమానాశ్రయానికి 'రాణి రుద్రమ'..
ఆదిలాబాద్‌కు 'కొమరం భీం' పేర్లు!



వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు ఖరారు
ప్రభుత్వ నిర్ణయానికి త్వరలో కేబినెట్ ఆమోదముద్ర
ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి
చరిత్ర ఉట్టిపడేలా కొత్త డిజైన్లు రూపొందించాలని ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు ఖరారు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టుకు కాకతీయ రాణి రుద్రమదేవి పేరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు ఫైలును కేబినెట్ సమావేశం ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ పేర్లపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాలకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టిన తరహాలోనే, తెలంగాణ చారిత్రక వైభవాన్ని, వీరుల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే, ఈ పేర్లను ఖరారు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ పంపనున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అయితే, మామునూరు ఎయిర్‌పోర్టుకు సమ్మక్క-సారలమ్మ పేరు కూడా పరిశీలనలో ఉందని, దీనిపై త్వరలోనే స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

డిజైన్లపై సీఎం అసంతృప్తి

ఇదే సమీక్షలో విమానాశ్రయాల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికారులు చూపిన డిజైన్లను చూసి "ఇవి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) డిజైన్లా? లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో చేసినవా?" అని ప్రశ్నించినట్లు తెలిసింది. విమానాశ్రయాల నిర్మాణం అద్భుతంగా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం సూచనల మేరకు అధికారులు ఇప్పుడు కొత్త డిజైన్లను సిద్ధం చేసే పనిలో పడ్డారు. త్వరలోనే తుది డిజైన్లను మళ్లీ సీఎంకు సమర్పించనున్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం..

- కేరళ 'ఆర్యదాన్ ముహమ్మద్' అవార్డుతో సత్కారం



హైదరాబాద్,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది. 'ఆర్యదాన్ ముహమ్మద్' నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేయనున్నారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేస్తారు. ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపు పొందారు.

నేడే ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జనం.. అమల్లోకి ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 24: సామాన్యుడి అస్త్రం

ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జనానికి శరవేగంగా ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల అనంతరం.. చతుర్దశి రోజున వేద పండితులు కలశపూజ నిర్వహించనున్నారు.(శుక్రవారం) ఉదయం 5 గంటలకు స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభం కానుంది. రేపటి నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఇప్పటికే స్వామి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. శోభాయాత్రకు అడ్డుగా ఉండే షెడ్లను తొలగిస్తున్నారు. ఈ మేరకు వెల్డిండ్ పనులు కొనసాగుతున్నాయి. బడా గణేశ్ శోభాయాత్ర కోసం టస్కర్ వాహనాన్ని ఉత్సవ సమితి సభ్యులు తీసుకువచ్చారు.

బడా గణేశుని శోభాయాత్ర

రేపు ఉదయం పూజ అనంతరం ఖైరతాబాద్ గణేశుని శోభాయాత్ర మొదలవుతుంది. ఉదయం 6 గంటలకు గణేశ్ మండపం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా.. లుంబినీ పార్క్ పక్కన ఉన్న ఎన్టీఆర్ మార్గ్ మీదుగా గణేశ్ విగ్రహాన్ని తరలిస్తారు. అనంతరం హుస్సేన్‌సాగర్‌లో స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయనున్నారు.కాగా.. మధ్యాహ్నం 12 గంటల్లోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. 69 అడుగుల ఖైరతాబాద్ గణేశుని నిమజ్జనం కోసం లాంగ్ బూమ్ మెకానికల్ క్రేన్‌ను ఏర్పాటు చేశారు.

నిమజ్జనం వేళ ట్రాఫిక్ ఆంక్షలు..

ఖైరతాబాద్ గణేశుని నిమజ్జన నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు కానున్నాయి. ఈ మేరకు సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలవుతాయి.ఖైరతాబాద్ ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్ఆర్ మార్గ్/నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి. అయితే.. విగ్రహాలను తరలించే వాహనాలకు మాత్రమే ప్రధాన ఊరేగింపు మార్గంలో అనుమతి ఉంటుందని.. మిగతా వాహనదారులంతా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.కాగా.. నారాయణగూడ, ఆర్టీసీ ఎక్స్ రోడ్, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 24: సామాన్యుడి అస్త్రం

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది.ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు.ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు.

ఎల్‌నినోపై వ్యూహం.. సాంకేతికత వినియోగం



రాష్ట్రంలో రేపు కూడా వర్షాలు కొనసాగుతాయని అంచనాల నడుమ
సీఎం చంద్రబాబు సమీక్ష
భారీ వర్షాల నేపథ్యంలో జలాశయాలన్నీ నింపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
గోదావరి, కృష్ణా బేసిన్లలో పలుచోట్ల వరద హెచ్చరికలు జారీ చేసే అవకాశం
ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచన
వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, క్రీడలు, విద్యుత్ సరఫరాపైనా కీలక ఆదేశాలు జారీ

అమరావతి,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో కూడా పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రం నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష జరిపి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా నదులు, వాగులకు వస్తున్న వరద ప్రవాహాలను సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, నీటి వనరులను నింపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సాధారణ జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భూగర్భజలాలు కొంతమేర పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. ప్రకాశం బ్యారేజీతో పాటు మున్నేరు పరీవాహక ప్రాంతం నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. ఈ నీటిని ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో నిల్వ చేయాలని, అవసరమైతే మోటార్లు ఉపయోగించి లిఫ్ట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గోదావరి ప్రవాహాలతో ఏలేరు రిజర్వాయర్‌లో 24 టీఎంసీల నీటిని నింపాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు నీటిని తరలించాలని దిశానిర్దేశం చేశారు. విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం, మన్యం, కోనసీమ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా 16 జిల్లాల్లో వర్ష ప్రభావం అధికంగా ఉందని అధికారులు తెలిపారు.

ప్రధాన నదులకు వరద హెచ్చరికలు

గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుత వర్షాలకు గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, పంపా, మేఘాద్రిగడ్డ రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరనుందని అధికారులు అంచనా వేశారు. గొట్టా బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 25 ఉదయానికి, భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం నాటికి మొదటి, సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయవచ్చని వివరించారు.

ఎల్‌నినోపై వ్యూహం.. సాంకేతికత వినియోగం

ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు భూసారాన్ని పెంచడం, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాలను ప్రోత్సహించాలని చంద్రబాబు అన్నారు. దీనిని రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని ఆదేశించారు. అక్టోబరు 2న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయనున్నామని, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చే కార్యక్రమం కూడా అదే రోజు ప్రారంభిస్తామని తెలిపారు. డేటా ఆధారిత పాలనలో భాగంగా అమెరికాలో ఉంటున్న పృథ్వీ అనే యువకుడు రూపొందించిన యాప్‌ను సీఎం పరిశీలించి, అతడిని అభినందించారు.ఈ సమీక్షలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యుత్ సరఫరా నాణ్యత పెంచాలని, ఇసుక సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు శాప్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. నియోజకవర్గాల్లో అధికారుల పనితీరు మెరుగుపరిచేందుకు నోడల్ అధికారులతో సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

డేటా సెంటర్లకు ఏపీ కొత్త విధానం..

విశాఖలో డేటా సెంటర్ల కోసం పోలవరం జలాల వినియోగం
ఏపీలో 23 రంగాల వారీగా ప్రత్యేక క్లస్టర్ల ఏర్పాటు
అమరావతిలో క్వాంటం టెక్నాలజీ ఎకోసిస్టమ్ అభివృద్ధి
2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

అమరావతి,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలో ఏర్పాటు చేసే డేటా సెంటర్లు పర్యావరణ హితంగా ఉండేలా సమగ్రమైన విధానాన్ని అనుసరిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్‌లో కనీసం 70 శాతం సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే ఉండాలనే నిబంధనను తప్పనిసరి చేశామని ఆయన తెలిపారు.గురువారం ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా (గ్రూఖీ×) నిర్వహించిన ఒక కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డేటా సెంటర్ల ఏర్పాటుకు పర్యావరణపరంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్ క్లస్టర్ నీటి అవసరాల కోసం పోలవరం ఎడమగట్టు కాలువ ద్వారా నీటిని తరలిస్తున్నామని చెప్పారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని విశాఖకు మళ్లించి డేటా సెంటర్ల అవసరాలు తీరుస్తామన్నారు. నీటి



శుద్ధి ప్లాంట్ల (ఎవయిశ్రీఅఆఖ్అశీఅ జూశ్రీఖత్ం) ఏర్పాటుకు కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటికే ఒక సంస్థ ఈ దిశగా ముందుకొచ్చిందని వెల్లడించారు.రాష్ట్రంలో పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన లక్ష్యంగా 23 రంగాల వారీగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. సిమెంట్, ఆటోమొబైల్ వంటి సంప్రదాయ తయారీ రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రేర్ ఎర్త్ మినరల్స్, బయోమెడికల్, ఫార్మా వంటి ఆధునిక రంగాలకు కూడా ఈ క్లస్టర్లలో చోటు కల్పించామన్నారు. ఏపీలో గూగుల్ భారీ పెట్టుబడి పెడుతోందని, దీని స్ఫూర్తితో మరిన్ని కంపెనీలు డేటా సెంటర్ల రంగంలోకి వస్తున్నాయని పేర్కొన్నారు.అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఐబీఎం నుంచి 150-క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను అమరావతికి తీసుకొచ్చిన తొలి రాష్ట్రం ఏపీ అని గుర్తుచేశారు. ఈ సాంకేతికతకు అవసరమైన క్రయోజెనిక్స్, మెటీరియల్ సైన్సెస్ వంటి అనుబంధ రంగాలనూ అభివృద్ధి చేస్తామన్నారు.ప్రస్తుతం 200 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు అన్ని రంగాల్లోనూ రాణించాల్సి ఉంటుందన్నారు. క్వాంటం టెక్నాలజీ ఎంత ముఖ్యమో, హార్టికల్చర్, ఆక్వాకల్చర్ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. అక్టోబర్ 2న దాదాపు రూ.1 లక్ష కోట్లతో హార్టికల్చర్ మిషన్‌ను ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (xబీ) తరహాలో "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్"ను ఏర్పాటు చేసి వ్యవసాయ పరిశోధనలను ప్రోత్సహిస్తామని ప్రకటించారు.

కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్
వర్షాలు తగ్గే వరకు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా
పిఠాపురం సుద్దగడ్డ వాగు, ఉప్పాడ తీర ప్రాంత పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా
నష్టపోయిన వారికి తక్షణం పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచన

అమరావతి,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

తీవ్ర వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో, అధికార యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఆయన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సమీక్ష నిర్వహించారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంట నష్టం, మత్స్యకారుల



భద్రత వంటి పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, 15 ప్రాంతాల్లో రహదారులపై చెట్లు కూలగా వాటిని తక్షణం తొలగించామని కలెక్టర్ వివరించారు.

విద్యుత్ లైన్లు తగిలి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అన్ని విధాలా సాయం అందిస్తాం: మంత్రి గొట్టిపాటి



విద్యుత్ ప్రమాదాలు, భారీ వర్షాలపై గొట్టిపాటి సమీక్షా సమావేశం
విద్యుదాఘాతంతో నలుగురు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి
విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే ఫిర్యాదు చేయాలా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశం

అమరావతి,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన విద్యుత్ ప్రమాదాలు, ఉత్తరాంధ్రలో వాయుగుండం ప్రభావంతో తలెత్తిన పరిస్థితులపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాపట్ల మండలంలో తెగిపడిన ఎల్‌టీ విద్యుత్ లైన్ తాకి తల్లి, కుమారుడు మృతి చెందిన ఘటనతో పాటు, నర్సీపట్నం నాతవరంలో విద్యుదాఘాతంతో ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోవడంపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గాయపడిన నాగరాజుకు అత్యుత్తమ వైద్యం అందించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ వైర్లు, స్తంభాల స్థితిగతులను నిరంతరం పరిశీలించాలని స్పష్టం చేశారు.వాయుగుండం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తుండటంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఈపీడీసీఎల్ పరిధికి అవసరమైన అదనపు సిబ్బందిని, విద్యుత్ మెటీరియల్‌ను ఎస్‌పీడీసీఎల్ నుంచి పంపించినట్లు తెలిపారు.ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలినా, వైర్లు తెగిపడినా తక్షణమే సంబంధిత సమీప కార్యాలయాలకు ఫిర్యాదు చేసేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం ఉన్న చోట వాతావరణం అనుకూలించిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

ఏపీలో వాన బీభత్సం.. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు


ఏపీలో పలు జిల్లాలను ముంచెత్తిన భారీ వర్షాలు
80 ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు
విశాఖ రూరల్ తులాసినగర్‌లో అత్యధికంగా 236 మి.మీ. వర్షం
కళింగపట్నం వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం
లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

అమరావతి,సెప్టెంబర్24సామాన్యుడి అస్త్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ వర్షాలకు అతలాకుతలమైంది. వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.ఈ క్రమంలో రాష్ట్రంలో వర్షపాత వివరాలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 8:30 నుంచి గురువారం ఉదయం 7:00 గంటల మధ్య రాష్ట్రంలోని 80 ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా విశాఖపట్నం రూరల్ పరిధిలోని తులసినగర్‌లో 236 మి.మీ. రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. మధురవాడలో 218 మి.మీ., ఎండాడలో 210 మి.మీ., సీతమ్మధారలో 205 మి.మీ. చొప్పున వర్షం కురియడంతో విశాఖ నగరం జలమయమైంది.తీవ్ర వాయుగుండం నిన్న రాత్రి 11 గంటల నుంచి ఒంటి గంట మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటింది. దీని ప్రభావం మరో 12 గంటల పాటు కొనసాగి, ఆ తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని పలు చోట్ల ఈరోజు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.



కాఫీ తాగితే శరీరంలో ఐరన్ లోపిస్తుందా?



ఉదయం లేవగానే ఓ కప్పు కాఫీ.. చాలామందికి ఇది రోజును మొదలుపెట్టే చిన్న అలవాటు. అయితే అదే కాఫీని అల్పాహారంతో పాటు తీసుకుంటే మాత్రం శరీరానికి అందాల్సిన ఐరన్ తగ్గే అవకాశం ఉందని ఆస్టర్ వైట్‌ఫీల్డ్ ఆసుపత్రిలో చీఫ్ డైటీషియన్ వీణా ఎన్‌డీటీవీతో తెలిపారు. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారం నుంచి ఐరన్ పొందేవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

ఐరన్ శోషణపై ప్రభావం

కాఫీలో పాలీఫినాల్స్ ఉంటాయి. ముఖ్యంగా క్లోరోజెనిక్ యాసిడ్స్ వంటి సమ్మేళనాలు మొక్కల ఆహారంలో ఉండే నాన్-హీమ్ ఐరన్ శోషణను తగ్గించగలవు. దీంతో పప్పులు, బీన్స్, కూరగాయలు, నట్స్, ఐరన్ కలిపిన ఆహారం నుంచి శరీరానికి అందే ఐరన్ పరిమాణం తగ్గొచ్చు.

భోజనం తర్వాత కాఫీతోనూ సమస్య

ఐరన్ ఎక్కువగా ఉండే భోజనం తిన్న వెంటనే కాఫీ తాగినా ఈ ప్రభావం కనిపించొచ్చు. ఐరన్ సప్లిమెంట్లు తీసుకునేవారు కూడా కాఫీతో కలిపి మాత్రలు వేసుకోకపోవడం మంచిది. అయితే కాఫీ తాగిన ప్రతిసారీ ఐరన్ లోపం వస్తుందని భావించాల్సిన అవసరం లేదు.

ఎవరు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి?

ఇప్పటికే ఐరన్ లోపం ఉన్నవారు, ఐరన్ అవసరం ఎక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. ఆహారంలో ఎక్కువ భాగం మొక్కల ఆధారిత ఐరన్‌పై ఆధారపడేవారూ కాఫీ సమయాన్ని గమనించాలి.

'విటమిన్-సి'తో మేలు

ఐరన్ ఉన్న ఆహారంతో విటమిన్-సి తీసుకోవడం శోషణకు సహాయపడుతుంది. ఉసిరి, జామ, టమాటా, క్యాప్సికమ్, సిట్రస్ పండ్లను భోజనంలో చేర్చుకోవచ్చు. మరోవైపు టీ, కాఫీలోని కొన్ని సమ్మేళనాలు, కాల్షియం ఐరన్ శోషణకు అడ్డంకిగా మారొచ్చు.

లోపం ఉంటే కారణం తెలుసుకోవాలి

ఐరన్ లోపం లేదా రక్తహీనత నిర్ధారణ అయితే కాఫీ సమయం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. ఆహార లోపం, శరీరంలో ఐరన్ శోషణ తగ్గడం, రక్తస్రావం వంటి కారణాలను గుర్తించాలి. మహిళల్లో అధిక నెలసరి రక్తస్రావం కూడా కారణం కావచ్చు. అవసరమైతే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలి.

కాఫీ మానేయాల్సిన పనిలేదు

ఆరోగ్యంగా ఉన్నవారు కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. ఐరన్ సప్లిమెంట్‌తో కలిపి తాగకుండా ఉండటం, ఐరన్ అధికంగా ఉన్న భోజనం తర్వాత వెంటనే కాఫీ తీసుకోకుండా ఉండటం ఉపయోగకరం. ఐరన్ లోపం ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్త వహించాలి.

వ్యాయామం చేయకుండానే చెమట పడుతోందా?

చెమట పట్టడం సహజమే. ఎండలో ఉన్నప్పుడు, వ్యాయామం చేసినప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు చెమట రావడం సాధారణం. కానీ ఎలాంటి కారణం లేకుండానే ఒక్కసారిగా విపరీతంగా చెమట పడితే మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా ఛాతీలో అసౌకర్యం, ఆయాసం, వికారం, తల తిరగడం లేదా అకస్మాత్తుగా నీరసం వంటి లక్షణాలు కూడా ఉంటే దాన్ని తేలిగ్గా తీసుకోకూడదు.

గుండె సమస్యతో చెమట ఎందుకు పడుతుంది?

గుండెపై తీవ్ర ఒత్తిడి పడినప్పుడు శరీరం అత్యవసర పరిస్థితిలో ఉన్నట్లు స్పందిస్తుంది. గుండెపోటు సమయంలో సింపథెటిక్ నాడీ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. దీంతో గుండె వేగం పెరగడం, రక్తపోటులో మార్పులు రావడం, చెమట గ్రంథులు ఎక్కువగా పనిచేయడం జరుగుతుంది.అప్పుడు ఒక్కసారిగా చల్లటి చెమటలు పట్టొచ్చు. చర్మం వేడిగా కాకుండా తడిగా, జిగటగా అనిపించొచ్చు. ఊరికే కూర్చున్నా ఈ పరిస్థితి రావచ్చు.

ఇతర లక్షణాలు ఉంటే మరింత జాగ్రత్త

చెమట ఒక్కటే వస్తే గుండె సమస్య అని చెప్పలేం. జ్వరం, ఆందోళన, రక్తంలో చక్కెర తగ్గడం, హార్మోన్ల మార్పులు, ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల కూడా చెమట పట్టొచ్చు.అయితే చెమటతో పాటు ఛాతీలో బిగుతు లేదా భారంగా అనిపించడం, చేయి, భుజం, వీపు, మెడ లేదా దవడ భాగంలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, తల తిరగడం, తీవ్రమైన నీరసం, గుండె వేగం మారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

రోజువారీ పనుల్లోనూ చెమట ఎక్కువగా వస్తోందా?

ఇంతకుముందు సులభంగా చేసిన పనికే ఇప్పుడు విపరీతంగా చెమట పడుతోందా? మెట్లు ఎక్కడం, నడవడం లేదా ఇంటి పనులు చేస్తున్నప్పుడు చెమటతో పాటు ఆయాసం, ఛాతీలో అసౌకర్యం వస్తోందా? అయితే వైద్యుడిని సంప్రదించడం మంచిది.ఉదాహరణకు గతంలో 30 నిమిషాలు సులభంగా నడిచిన వ్యక్తికి ఇప్పుడు 10 నిమిషాలకే చెమట, ఆయాసం, నీరసం వస్తే.. ఆ మార్పును గమనించాలి.

రాత్రిపూట చెమట పడితే?

రాత్రి చెమట పట్టడానికి చాలా కారణాలు ఉండొచ్చు. గది వేడిగా ఉండటం, ఇన్ఫెక్షన్లు, హార్మోన్ల మార్పులు, కొన్ని మందులు ఇందుకు కారణం కావచ్చు.

టమాటాతో సాధ్యమేనంటున్న కొత్త పరిశోధన

మధ్య వయస్కుల్లో మెదడు పనితీరుపై టమాటాల ప్రభావంపై అధ్యయనం
రోజూ టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెరుగైన ఏకాగ్రత, గ్రహణ శక్తి
జ్ఞాపకశక్తికి, మెదడు కణాల ఆరోగ్యానికి టమాటాలు మేలు చేసే అవకాశం
ఇది ప్రాథమిక అధ్యయనం మాత్రమేనని, మరిన్ని పరిశోధనలు అవసరమని వెల్లడి



ఆహారంలో టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధ్య వయస్కులలో మెదడు పనితీరు మెరుగుపడుతుందని ఒక చిన్న క్లినికల్ ట్రయల్‌లో తేలింది. ముఖ్యంగా ఏకాగ్రత, సమాచారాన్ని వేగంగా గ్రహించే సామర్థ్యం, జ్ఞాపకశక్తి వంటి అంశాలపై టమాటాలు సానుకూల ప్రభావం చూపినట్లు పరిశోధకులు గుర్తించారు.

అధ్యయనం జరిగిందిలా..

ఈ పరిశోధన కోసం 40 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసున్న 47 మంది ఆరోగ్యవంతులను ఎంపిక చేశారు. వీరికి 90 రోజుల పాటు వారి శరీర బరువుకు అనుగుణంగా గాఢత కలిగిన టమాటా పేస్ట్‌ను ఆహారంలో భాగంగా ఇచ్చారు. ఆ తర్వాత నెల రోజుల విరామం ఇచ్చి, మళ్లీ 90 రోజుల పాటు లైకోపీన్ చాలా తక్కువగా ఉండే ఆహారాన్ని అందించారు. ఈ అధ్యయనాన్ని 42 మంది విజయవంతంగా పూర్తి చేశారు.టమాటా పేస్ట్ తీసుకున్న కాలంలో వారిలో వచ్చిన మార్పులను పరిశీలించగా పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వారిలో అనవసర విషయాలను పక్కనపెట్టి, ముఖ్యమైన సమాచారంపై దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం (సెలెక్టివ్ అటెన్షన్) పెరిగింది. అలాగే, సమాచారాన్ని వేగంగా విశ్లేషించి, గ్రహించే వేగం కూడా మెరుగుపడింది. ముఖాలను, పేర్లను గుర్తుంచుకోవడం వంటి అనుబంధ జ్ఞాపకశక్తి (అసోసియేటివ్ మెమరీ)లో స్వల్ప వృద్ధి కనిపించింది.

లైకోపీన్ పాత్ర కీలకం

టమాటాలకు ఎర్రటి రంగును ఇచ్చే లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ మెదడు పనితీరు మెరుగుపడటానికి కారణంగా పరిశోధకులు భావిస్తున్నారు. ఈ లైకోపీన్ రక్త-మెదడు అవరోధాన్ని (ఎత్రీశీశీన-ఎతీఖుఅఅ ఖ్గుతీతీఅవతీ) దాటి మెదడు కణాలకు చేరగలదు. అక్కడ ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గించడం ద్వారా మెదడు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.అంతేకాకుండా, టమాటా పేస్ట్ తీసుకున్న వారిలో మెదడు కణాల ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి తోడ్పడే 'బ్రెయిన్-డిరైవ్డ్ న్యూరోట్రోఫిక్ ఫ్యాక్టర్' (డీణచీఖీ) అనే ప్రొటీన్ స్థాయిలలో స్వల్ప పెరుగుదలకు సంబంధించిన సంకేతాలు కనిపించాయని, అయితే దీనిపై స్పష్టమైన నిర్ధారణకు రాలేదని పరిశోధకులు తెలిపారు. వారి బ్రెయిన్ స్కాన్‌లను విశ్లేషించగా, మెదడులోని వివిధ ప్రాంతాల మధ్య సమాచార మార్పిడి విధానంలో మార్పులు జరిగినట్లు సూచనలు కనిపించాయి.అయితే, ఇది చాలా చిన్న స్థాయిలో జరిగిన అధ్యయనం మాత్రమేనని, దీని ఆధారంగా టమాటాలు జ్ఞాపకశక్తి క్షీణతను లేదా మతిమరుపును పూర్తిగా నివారిస్తాయని చెప్పలేమని పరిశోధకులు స్పష్టం చేశారు. ఈ ఫలితాలను నిర్ధారించుకోవడానికి మరింత ఎక్కువ మందిపై పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాల్సి ఉందని వారు అభిప్రాయపడ్డారు.

ఫుడ్ అలర్జీ: సాధారణ ఆహారమే కొందరికి ప్రమాదకరం.. ఎందుకని?



ఆహారంలోని ప్రోటీన్లపై రోగనిరోధక వ్యవస్థ పొరపాటున దాడి చేయడమే ఫుడ్ అలర్జీ
వేరుశెనగ, పాలు, గుడ్లు, రొయ్యలు వంటివి ప్రధాన అలర్జీ కారకాలు
దద్దుర్లు, వాపు, వాంతులు, శ్వాస ఇబ్బందులు వంటివి సాధారణ లక్షణాలు
లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం

మనం రోజూ తినే పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఎన్నో ఆహారాలు సంపూర్ణ పోషకాలను అందించి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కానీ కొందరి విషయంలో మాత్రం అవే ప్రమాదకరంగా మారతాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్న తర్వాత కొందరిలో దద్దుర్లు, దురద, వాపు, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కనిపిస్తుంటాయి. దీనినే 'ఫుడ్ అలర్జీ' అంటారు. ఇది సాధారణ సమస్యగా అనిపించినా, కొన్నిసార్లు ప్రాణాపాయ స్థితికి దారితీయగలదు. అందుకే దీనిపై పూర్తి అవగాహన అవసరం.

అసలు అలర్జీ ఎందుకు వస్తుంది?

సాధారణంగా మన రోగనిరోధక వ్యవస్థ) శరీరంలోకి ప్రవేశించే హానికర బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. అయితే, ఫుడ్ అలర్జీ ఉన్నవారిలో మాత్రం రోగనిరోధక వ్యవస్థ పొరపాటు చేస్తుంది. పాలు, గుడ్లు, వేరుశెనగ వంటి ఆహార పదార్థాల్లో ఉండే కొన్ని ప్రోటీన్లను హానికరమైనవిగా గుర్తిస్తుంది. వాటిపై దాడి చేసేందుకు ఇమ్యునోగ్లోబ్యూలిన్ ఱు (xస్త్రఱు) అనే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఈ యాంటీబాడీలు మాస్ట్ కణాలను ప్రేరేపించి హిస్టమిన్ వంటి రసాయనాలను విడుదల చేస్తాయి. ఈ హిస్టమిన్ వల్లే చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, శ్వాసనాళాలు సంకోచించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

సాధారణంగా అలర్జీ కలిగించే ఆహారాలు

కొన్ని రకాల ఆహార పదార్థాలు ఫుడ్ అలర్జీలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

వేరుశెనగలు, ఇతర గింజలు: వేరుశెనగ, జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌లలోని ప్రోటీన్లు తీవ్రమైన అలర్జీలకు కారణమవుతాయి. కొన్నిసార్లు ఇది 'అనాఫైలాక్సిస్' అనే ప్రాణాపాయ స్థితికి దారితీయవచ్చు.

పాలు: ఆవు పాలలో ఉండే కేసిన్ (ఙుంవఱఅ), వే (ఖ్రష్ఠవఎ) ప్రోటీన్ల వల్ల పిల్లల్లో, పెద్దల్లో అలర్జీ రావచ్చు.
గుడ్లు: గుడ్డులోని ఓవల్బుమిన్) వంటి ప్రోటీన్లు అలర్జీని ప్రేరేపిస్తాయి.
చేపలు, రొయ్యలు (షెల్‌ఫిష్): వీటిలోని పార్వల్బుమిన్, ట్రోపోమైయోసిన్ వంటి ప్రోటీన్లు కొందరికి పడవు.
గోధుమలు: గోధుమ అలర్జీ అనేది గ్లూటెన్ పడకపోవడం లేదా సీలియాక్ వ్యాధికి భిన్నమైనది. ఇది గోధుమలోని కొన్ని ప్రత్యేక ప్రోటీన్ల వల్ల వస్తుంది.
సోయా, నువ్వులు: ఈ పదార్థాల్లోని ప్రోటీన్లు కూడా కొందరిలో దద్దుర్లు, వాపు, కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలకు కారణమవుతాయి.

లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు

ఫుడ్ అలర్జీ లక్షణాలు వ్యక్తిని బట్టి, తీసుకున్న ఆహారాన్ని బట్టి మారుతుంటాయి. తేలికపాటి దద్దుర్లు, దురద నుంచి పెదాలు, గొంతు వాచిపోయి శ్వాస అందకపోవడం వరకు తీవ్రత ఉంటుంది. లక్షణాలు కనిపించినప్పుడు సొంత వైద్యం చేసుకోవడం ప్రమాదకరం. వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు లేదా స్కిన్ టెస్టుల ద్వారా ఏ ఆహారం పడటం లేదో నిర్ధారించుకోవాలి. వైద్యుల సూచన మేరకు అలర్జీ కారక ఆహారాలకు దూరంగా ఉండటం, అవసరమైతే మందులు వాడటం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఆహారం విషయంలో అవగాహన, అప్రమత్తత చాలా అవసరం.

థైరాయిడ్ ఉన్నవారు మఖానా తినొచ్చా?

ఆధునిక జీవనశైలిలో చాలామందిని వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఏవి తినాలి, ఏవి తినకూడదు అనే సందేహాలు తరచుగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో తేలికపాటి స్నాక్‌గా ప్రాచుర్యం పొందిన 'మఖానా' థైరాయిడ్ రోగులకు సురక్షితమేనా? అనే ప్రశ్నకు నిపుణులు సమాధానమిస్తున్నారు. మఖానా తినడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యంపై ఎటువంటి ప్రభావం ఉంటుందో వివరించారు.

మఖానా ఎందుకు సురక్షితం?

థైరాయిడ్ సమస్యలున్న వారికి మఖానా ఒక సురక్షితమైన, ఆరోగ్యకరమైన స్నాక్ అని తెలిపారు. దీనికి ప్రధాన కారణం మఖానాలో 'గాయిట్రోజెన్‌లు' లేకపోవడమే. సాధారణంగా క్యాబేజీ, క్యాలీఫ్లవర్, సోయా, కొన్ని రకాల మిల్లెట్ల వంటి వాటిలో ఈ గాయిట్రోజెన్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో అయోడిన్ వినియోగాన్ని అడ్డుకుని, థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తాయి. అయితే, యూరియేల్ ఫెరాక్స్ అనే మొక్క నుంచి లభించే మఖానాలో ఈ సమ్మేళనాలు ఉండవు. అందువల్ల హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం ఉన్నవారు ఎటువంటి ప్రత్యేక తయారీ లేకుండానే మఖానాను సురక్షితంగా తినవచ్చని స్పష్టం చేశారు.

బరువు నియంత్రణ, పోషకాల లభ్యత

థైరాయిడ్ సమస్యతో బాధపడేవారిలో బరువు పెరగడం లేదా తగ్గడం ఒక సాధారణ లక్షణం. మఖానా బరువు నియంత్రణలో సమర్థంగా సహాయపడుతుంది. 30 గ్రాముల మఖానాలో దాదాపు 110 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో ఉండే అధిక ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు త్వరగా కడుపు నిండిన అనుభూతిని అందించి, అతిగా తినడాన్ని నియంత్రిస్తాయి.ఇంతేకాకుండా థైరాయిడ్ హార్మోన్ల సరైన పనితీరుకు అవసరమైన కీలక ఖనిజాలు మఖానాలో పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేసే ఱ4 హార్మోన్‌ను క్రియాశీల ఱ3 హార్మోన్‌గా మార్చడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మెగ్నీషియంతో పాటు కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటివి కూడా మఖానా ద్వారా శరీరానికి అందుతాయి.

సిగ్మా'లో అన్ని రకాల ఎమోషన్స్ చూపించే అవకాశం దొరికింది

ఫ్యామిలీతో కలిసి ప్రేక్షకులు ఎంచక్కా 'సిగ్మా' సినిమా చూడొచ్చు అని ఆ చిత్రం హీరోయిన్ ఫరియా అబ్దుల్లా వెల్లడించారు. సందీప్ కిషన్ కథానాయకుడిగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ఫరియా అబ్దుల్లా పాత్రికేయులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ వివరాలేమిటో ఆమె మాటల్లో... "లైకా లాంటి పెద్ద ప్రొడ్యూసర్స్ బ్యానర్‌లో అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఇది మంచి యాక్షన్-అడ్వెంచర్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్. మంచి టెక్నీషియన్స్, నటీనటులు ఈ సినిమాకి పనిచేశారు. ఇందులో నా క్యారెక్టర్ రేడియో జాకీ. ఇందులో అన్ని రకాల ఎమోషన్స్ చూపించే అవకాశం నాకు దొరికింది. ఇక సందీప్ కిషన్ నాకు ఎప్పటినుంచో తెలుసు. మేమిద్దరం కలిసి ఒక సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాము. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది. ఇందులో మా క్యారెక్టర్స్ లో చాలా కొత్తదనంగా ఉంటాయి.డైరెక్టర్ జేసన్ జూమ్ కాల్‌లో కథ చెప్పారు. కథ మొత్తం విన్న తర్వాత ఆయన ఏజ్ ఎంత అని అడిగాను. 24 ఏళ్లు అని చెప్పారు. నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. తను విజయ్ అబ్బాయి. కాకపోతే అలాంటి ఫీలింగ్‌ను మనలో కలిగించరు.



ఆ వీడియో లీక్‌తో 'చాలా భయపడ్డా'



బాలీవుడ్ నటి రాధికా ఆప్టే తన కెరీర్‌లో ఎదుర్కొన్న ఓ చేదు(అనుభవాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. గతంలో తనకు సంబంధించిన ఓ ప్రైవేట్ వీడియో ఆన్‌లైన్‌లో లీక్ కావడం తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని వెల్లడించారు. ఆ వీడియో బయటకు వచ్చిన సమయంలో తన వ్యక్తిగత గోప్యత దెబ్బతిన్న భావన కలిగిందని రాధికా ఆప్టే చెప్పినట్లు పలు మీడియా కథనాలు(పేర్కొన్నాయి. ముఖ్యంగా తన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆ వీడియోను చూసే పరిస్థితి రావడం తనకు మరింత అసౌకర్యంగా అనిపించిందని ఆమె గతంలో వివరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత కంటెంట్ వేగంగా వ్యాపించే పరిస్థితుల్లో సెలబ్రిటీల ప్రైవసీపై తరచూ చర్చ జరుగుతోంది. రాధికా ఆప్టే ఎదుర్కొన్న ఘటన కూడా ఇదే అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది.

భారీగా తగ్గిన షారుక్ ఖాన్ సంపద



హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026 తాజా జాబితాలో బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ మరోసారి అత్యంత సంపన్న భారతీయ నటుడిగా నిలిచాడు. అతడి మొత్తం సంపద రూ.10,000 కోట్లుగా హురున్ వెల్లడించింది. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, నైట్ రైడర్స్ స్పోర్ట్స్ సహా అతడి వ్యాపారాల విలువను ఇందులో పరిగణనలోకి తీసుకుంది.అయితే షారుక్ సంపద గత ఏడాదితో పోలిస్తే భారీగా తగ్గింది. 2025 హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో అతడి సంపద రూ.12,490 కోట్లుగా ఉంది. అంటే ఏడాదిలో రూ.2,490 కోట్ల మేర తగ్గినట్లు లెక్క. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్‌లో షారుక్ సంపద రూ.10,800 కోట్లుగా నమోదైంది.

కార్తి కొత్త సినిమా.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్




ఈ సినిమా కథ, పాత్రలకు సంబంధించిన పూర్తి వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. అయితే దర్శకుడు మోహన్ రాజా తాజాగా ఇచ్చిన వివరాల ప్రకారం.. తన గత చిత్రాలు 'తని ఒరువన్', 'ఎమ్. కుమరన్ సన్ ఆఫ్ మహాలక్ష్మి'లోని కొన్ని అంశాల కలయికగా ఈ మూవీ ఉండనుంది. అంటే యాక్షన్, ఇన్వెస్టిగేషన్ అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యం ఉండే అవకాశముంది.కార్తి గతంలో పలు కమర్షియల్, ఫ్యామిలీ, యాక్షన్ కథల్లో నటించి మెప్పించాడు. మరోవైపు మోహన్ రాజా తన సినిమాల్లో ఎమోషన్‌కు కమర్షియల్ అంశాలను జోడించే శైలికి గుర్తింపు పొందాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక బృందం, టైటిల్ వంటి వివరాలను మేకర్స్ వెల్లడించాల్సి ఉంది. షూటింగ్‌ను 2026 డిసెంబర్ లేదా 2027 జనవరిలో ప్రారంభించే అవకాశం ఉందని మోహన్ రాజా తెలిపారు.

దసరాకు సందడి చేయబోతున్న 'నాన్న కుట్టి'



కంటెంట్ బేస్డ్ చిత్రాల్ని చేస్తూ విజయ్ ఆంటోని తనకంటూ ఓ మంచి బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్నారు. ఆయన ఇప్పుడు 'నాన్న కుట్టి' అంటూ ఆడియెన్స్ ముందుకు రానున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా దీనిని మలిచారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మించారు. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 16న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లను గమనిస్తే.. ఈ సినిమాలో తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌ని ప్రధానంగా చూపించబోతోన్నారని అర్థం అవుతోంది. ఇంకా ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు తారాగణం. రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా పనిచేశారు. ఎ. రాజా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహించారు.

'ది ప్యారడైజ్' - మూవీ రివ్యూ!



నాని అంటే తెరపై పద్ధతి గల కుర్రాడు .. మన పక్కింటి కుర్రాడు .. మనందరికీ పరిచయం ఉన్న కుర్రాడు అనే అందరూ చెప్పుకుంటారు. అలా అందరూ 'మన' అనుకున్న కారణంగానే, ఫ్యామిలీస్ తో కలిసి నాని సినిమాలకి వెళుతూ ఉంటారు. నాని కథల పట్ల .. ఆయన ఎంచుకునే పాత్రల పాటల ఆడియన్స్ కి ఉన్న నమ్మకం అలాంటిది మరి. అలాంటి నాని ఈ సారి కాస్త డిఫరెంట్ గా ప్రేక్షకుల ముందుకు వెళ్లాలనే ఆలోచనతో చేసిన సినిమానే 'ది ప్యారడైజ్'. గతంలో 'దసరా' సినిమాతో తనకి హిట్ ఇచ్చిన శ్రీకాంత్ ఓదెలతో కలిసి ఆయన చేసిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. హైదరాబాద్ జిల్లా పరిధిలోని 'ప్యారడైజ్' ప్రాంతంలో, సంచారీ జాతికి చెందిన ప్రజలు నివసిస్తూ ఉంటారు. దాదాపు ఐదువేలమంది జనాభా కలిగిన ఈ జాతి ప్రజలు, ఎలాంటి గుర్తింపు లేకుండా బ్రతుకుతుంటారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తమకి రాకపోవడం పట్ల తీవ్రమైన అసంతృప్తికి లోనవుతారు. షికంజా మాలిక్ (మోహన్ బాబు) నిరంకుశ పాలనలో బానిసల మాదిరిగా బ్రతకలేక నానా కష్టాలు పడుతుంటారు. సంచారీ తెగ నుంచి తమకి గుర్తింపు కావాలని తొలిసారి గళం విప్పిన 'సమ్మక్క' (సోనాలీ కులకర్ణి) కొడుకే 'జడల్' (నాని). కొన్ని కారణాల వలన 'జడల్'కి తల్లి పట్ల కోపం .. అసహ్యం కలుగుతాయి. ఆ సమయంలో షికంజా మాలిక్ తన చేతిపై వేయించిన పచ్చ బొట్టు, తల్లి పట్ల ద్వేషాన్ని మరిచిపోనీయకుండా చేస్తుంది. 14 ఏళ్లపాటు జైలు శిక్షను అనుభవించిన అతను, జైలు నుంచి విడుదలవుతాడు. షికంజా మాలిక్ అంతు చూడాలనే ఉద్దేశంతో 'ప్యారడైజ్'లో అడుగుపెడతాడు. అప్పటికి షికంజా మాలిక్ కొడుకు 'విక్రమ్ మాలిక్' (రాఘవ్ జుయల్), రాజకీయాలలోకి రావడానికి ట్రై చేస్తుంటాడు. క్రూరత్వంలో అతను తండ్రిని మించిన తనయుడిని జడల్ తెలుసుకుంటాడు. 'ప్యారడైజ్'లో అడుగుపెట్టిన 'జడల్' తల్లికి దూరంగా ఉంటూనే, తన జాతి కోసం పోరాడటానికి సిద్ధమవుతాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.